డిసెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవ సంస్థ చైర్మన్ టి వాసుదేవన్

విశాలాంధ్ర-బొబ్బిలి : కోర్టు ప్రాంగణంలో డిసెంబర్ తొమ్మిదిన జరుగు జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసులు పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని, కక్ష దారులు కక్ష దారులు సత్వర న్యాయానికి జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ టి వాసుదేవన్ పిలుపునిచ్చారు. సోమవారం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జ్ మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ వాసుదేవన్, ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని అందుకు సంబంధిత న్యాయవాదులు కృషి చేయాలని, జాతీయ లోకదాలత్ లో అన్ని రకాల సివిల్ కేసులు మరియు రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కారం చేస్తామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి కక్షిదారులకు సత్వర న్యాయం కోసం జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో సివిల్, మరియు క్రిమినల్, ప్రీ లిటిగేషన్ ఇరువర్గాలు రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారం చేసుకుంటే విలువైన సమయం డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఈ సమీక్ష సమావేశం లో జూనియర్ సివిల్ జడ్జి ఎం సరోజినమ్మ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జే సౌమ్య జోష్ని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంటి గోపాలకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెల 8 నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-గజపతినగరం: అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 8 నుంచి సమ్మె చేయనున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తెలిపారు సోమవారం గజపతినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి సమ్మె నోటీసులు సూపర్వైజర్ శకుంతలకు అందజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి అంగన్వాడి అధ్యక్షురాలు ఎం సుభాషిని కార్యదర్శి జ్యోతి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని కారు ఢీకొని 16 గొర్రెలు మృతి

తీవ్ర గాయాలు పాలైన 15 గొర్రెలు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండల కేంద్రం విశాఖ-అరకు రోడ్డు మధ్యలో లక్కవరపుకోట - సోంపురం కూడలి మధ్యలో ఆదివారం రాత్రి సోమవారం వేకువజామున సుమారు రెండున్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తన కారుతో రోడ్డుపై ఉన్న గొర్రెలపై కారు పోనిచ్చాడు. ఈ ఘటనలో 16 గొర్రెలు మృత్యువాత పడగా, 15 గొర్రెలు తీవ్ర గాయాలు పాలయ్యాయని బాధితులైన గొర్రెల కాపరులు శృంగవరపుకోట మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన వారాధి అప్పిలి, వారాది బంగారయ్య తెలిపారు. సబ్బవరం నుంచి గొర్రెలకు సరైన ఆహారం దొరకక స్వగ్రామమైన తోలుకొని వస్తుండగా ఈ సంఘటన జరిగిందని సుమారు మూడు లక్షల రూపా యలు ఆస్తి నష్టం జరిగిందని కాపరుల ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ ఎం ముకుందరావు సందర్శించి పరిశీలించారు. బాధితులు వారాధప్పిలి వారాది బంగారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వైఎస్ఆర్ నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

జనసేన నేత గురాన అయ్యులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైఎస్ఆర్ నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన నేత గురాన అయ్యులు కోరారు. ఈమేరకు సోమవారం స్పందనలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ విజయనగరం పట్టణ పరిధిలో వైఎస్ఆర్ నగర్ ఏర్పడి 14 సంవత్సరాలు అవుతున్నా ,మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. సుమారు 2500 నివాస గృహాలను కలిగి ఉన్న వైఎస్ఆర్ నగర్ లో కాలువలు, రోడ్లతోపాటు రక్షిత మంచి నీటి కోసం ట్యాంకు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వీధి దీపాలు కూడా అంతంత మాత్రంగానే వున్నాయన్నారు. మురుగు నీరు రోడ్లపై నిల్వవుండడంతో పందులు, దోమలు కారణంగా ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారన్నారు. పలుమార్లు సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతిని అందించామని, అయినా పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన నేతలు పిడుగు సతీష్ , టి.రామకృష్ణ, కాటం అశ్విని,పితాల లక్ష్మి, ఏంటి రాజేష్, ఎల్ .రవితేజ, అడబాల వేంకటేష్, దుప్పాడ నరేష్, ఎమ్.పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్, కె.సాయి, కంది సురేష్ కుమార్, మధు పాల్గొన్నారు.

చంద్రబాబు వస్తేనే మన కష్టాలు తీరుతాయి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు వస్తేనే రాష్ట్రంలో మనం దరి కష్టాలు తీరుతాయని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని అన్నంరాజు పేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఎన్నింటిఅప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఎస్‌సి కాలనీలో ఇంటింటికి తిరిగి టీడీపీ మ్యానిఫెస్టోను, సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తెలుగుయువత నేత ఎన్నింటి వినోద్, అలమండ అచ్చిబాబు, వగల అప్పన్న గౌరీరాజు, సారికి అచ్చిబాబు, శ్రీను, కన్నయ్య పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థునులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత

విశాలాంధ్ర-గంట్యాడ : దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాస్ వారి నిర్వహించిన ప్రాథ మిక మాధ్యమ పరీక్షల లో కేజీబీవీ విద్యార్థులు 29 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ అల్లు జ్యోతి తెలియజేశారు. వీరిని ప్రిన్సిపల్ జ్యోతి హిందీ ఉపాధ్యాయిని యన్ సంతోషి అభినందించారు.

రూ.4లక్షల నిధులతో సీసీ డ్రైనేజీలు ఏర్పాటు

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలం లో గల మరడాం గ్రామ పంచాయతీ పరిధిలో మధుర గ్రామం మర్రివలసలో సర్పంచ్ పోతల రామలక్ష్మి చే నాలుగు లక్షలు జిజిఎంపి నిధులతో రోడ్డుకి ఇరువైపులా సీసీ డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేసారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వైసిపి నాయకులు పోతల శంకర్రావు, కొన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీడీపీఓకి నిరవధిక సమ్మె నోటీసును అందజేసిన అంగన్వాడీ కార్యకర్తలు

సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబరు 8 నుండి నిరవధిక సమ్మె

సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ, సిటూ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఇప్పటికైనా వేతనాలు పెంపు, గ్రాట్యూటి అమలు, తదితర సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే డిసెంబరు 8వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు మద్ది మాణిక్యం, టి.శారదా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, శ్యామలాకుమారి తదితరులు హెచ్చరిస్తూ ఐసీడీఎస్ సీడీపీఓ ఉమకు సమ్మె నోటీసును సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 23న శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి అంగన్వాడీ యూనియన్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామి ఇంత వరకు నెరవేర్చలేదు. అక్టోబర్ 9 వ తేదీన అధికారులతో జరిగిన చర్చలలో కూడా అంగన్వాడీల న మ న్య లు వ రి ష్కా ర ం కాలేదు. ఈ నే వ ధ్యం లో క్రింది కోర్కెల పరిష్కారం కోసం 2023 డిశంబర్ 8 నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ అంగన్ వాడీ యూనియన్లు నిర్ణయించాయని వెల్లడించారు. కావున డిశంబర్ 8 నుండి నిరవధిక సమ్మె చేపట్టే లోగా వివిధ రూపాలలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలియజేసారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు డి.జయలక్ష్మి, సుశీల, భూభారతి, చంద్రకళ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. .

అగ్ని ప్రమాద బాధితులను బంగార్రాజు పరామర్శ

విశాలాంధ్ర-భోగాపురం : విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాద బాధితులను నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు సోమవారం పరామర్శిం చారు. విశాఖ ఫిషింగ్ హార్బర్లో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగి సుమారు 50 బోట్లు వరకు దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో మండలానికి చెందిన ముక్కాం, చేపల కంచేరు, ఎర్ర ముసలయ్య పాలెంకు చెందిన మత్యకారుల 11 బొట్లు అగ్నికి ఆహుతయ్యాయి. సంఘటనా స్థలాన్ని సందర్శించిన బంగార్రాజు మాట్లాడుతూ జీవనోపాధి కోల్పోయిన మత్యకారులుకు ప్రభుత్వం నష్ట పరిహారాన్ని, జీవనోపాధిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

న్యాయం గెలిచింది...

విశాలాంధ్ర-రామభద్రపురం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు హైకోర్టు ఇచ్చిన ఈబేయిలే నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. సోమవారం రాష్ట్ర అత్యున్నతనా ఇస్తాను స్కిల్ డెవలప్మెంట్ కేసులో బాబుకు బెయిల్ రావడంతో ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారని ఆయన అన్నారు. ప్రభుత్వము ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఎప్పటికీ నిజమే న్యాయమే గెలుస్తుందని అన్నారు. ఈ చంద్రుడిని ఇక రాష్ట్రంలో ఎవరు అడ్డుకోలేరని అడ్డుకుంటే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న తెలుగు తమ్ముళ్ళ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసు

విశాలాంధ్ర-కొత్తవలస: అంగన్వాడీలకు వేతనాలు పెంపు, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి హైరవధిక సమ్మె చేపడతామని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల రమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటి అమలుచేయాలని, తదితర సమస్యలు అనేక మార్లు విజ్ఞప్తి చేశామని తెలి పారు. మార్చి 23న శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి గారు అంగన్వాడీ యూనియన్లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు ఎటువంటి అమలు కాలేదని అన్నారు. తమ కోరికలు పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేయా లని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడి యూనియన్లు నిర్ణయించాయని అన్నారు. డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మె లోగా వివిధ రూపా ల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు . ఈ సందర్భంగా పలు డిమాండ్లతో సంబంధించిన వినత పత్రాన్ని , సమ్మె నోటీసు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారానికి సోమవారం అంద చేశారు. కార్యక్రమంలో కే వెంకట లక్ష్మి పి లక్ష్మి గంగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 241 వినతులు

కళాశాల విద్యార్థులను ఓటర్లుగా నమోదుపై దృష్టి సారించాలి: జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్‌లు బి.సుదర్శన దొర, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల తదితరులు వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం పంపించారు. పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా గ్రీవెన్స్‌లో వినతులు అందించారు. మొత్తం 241 వినతులు అందగా ఇందులో అధికంగా రెవిన్యూకు సంబంధించి 173, గ్రామ వార్డు సచివాలయాల సమస్యలపై 25, డి.ఆర్.డి.ఏ., పంచాయతీరాజ్ శాఖలకు 10 వంతున, హౌసింగ్, మునిసిపల్, వైద్య ఆరోగ్య శాఖలకు 07 చొప్పున, డి.సి.హెచ్.ఎస్.కు 02 వినతులు అందాయి.

యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించండి : జేసీ మయూర్ అశోక్

జిల్లాలో అర్హులైన యువతను ఓటర్లుగా చేర్పించడంపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. ముఖ్యంగా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులంతా ఓటర్లుగా నమోదయ్యేలా ప్రత్యేక చొరవచూపాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌ల నుంచి విద్యార్థుల జాబితాలు సేకరించి వారిలో ఎంతమంది ఓటరుగా నమోదు చేసుకున్నదీ ఆరా తీసి ఓటరుగా నమోదు కాని వారందరినీ ఓటరు జాబితాలో నమోదు చేయించుకొనేలా ప్రోత్సహించాలన్నారు. ఓటరు జాబితాలో నమోదుకు తక్కువ సమయం మాత్రమే వున్నందున అర్హులంతా ఓటర్లుగా నమోదుకు చర్యలు చేపట్టాలన్నారు.

సీతంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమానికి విశాఖ సంస్కృతి తెలుగు మాసపత్రిక ఎడిటర్, పబ్లిషర్ శిరేల సన్యాసిరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం ఒక దేవాలయమని, పుస్తక పఠనం గొప్ప జ్ఞాపకశక్తికి మరియు గొప్ప స్థానాన్ని సాధించడానికి దారి తీస్తుందని,అలాగే గ్రంథాలయానికి వెళ్లి సబ్జెక్ట్ పుస్తకాలు చదివే వారు ఉన్నత స్థానంలో ఉన్నారని చెప్పారు. చదవడానికి కొన్ని ముఖ్యమైన పుస్తకాలను సూచించారు. ప్రసిద్ధ వ్యక్తుల జీవిత చరిత్రలను చదవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ,స్వామి వివేకానంద సూక్తులు చెబుతూ విద్యార్థులను చైతన్యపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ కంటే పుస్తక పఠనం ఎంతో మేలు చేస్తుందని, విద్యార్థులు గ్రంథాలయంలో ఎక్కువ సమయం గడపాలని సూచించారు.విస్తృత పఠనంతోనే విజయం వరిస్తుందని అన్నారు. అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.సీతం యాజమాన్యం ముఖ్య అతిథిని సత్కరించింది. గ్రంథాలయాధికారిని డా.ఎల్.సత్యవతి, సంబంధిత శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరి సాధారణ రకానికి రూ.2183 మద్దతు ధర

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రభుత్వం వరి సాధారణ రకానికి రూ.2183 మద్దతు ధర ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ వెల్లడించారు. నెల్లిమర్ల మండలం దన్నాపేటలో సోమవారం పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ ఎ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2203 మద్దతు ధర ఇవ్వనున్నట్లు చెప్పారు. లెంక నారాయణ వరి పొలంలో 5ల5 ప్లాట్ లో 15.720 కేజీలు వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో విఎఎ హరికృష్ణ పాల్గొన్నారు.
55

గదభవలస గిరిజన కుటుంబాల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మండలంలోని అడ్డాపుశీల గ్రామ పంచాయతీ పరిధిలోని పిఆర్ఎన్ వలస, గదబ వలస గ్రామాలకు చెందిన గిరిజన కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం నాయకులు పెనుగుర్తి సంగం డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి ఆయన మాట్లాడుతూ అడ్డాపు శీల పంచాయితీ, పి.ఆర్.ఎన్. వలస, గదబవలస గిరిజన కుటుంబాలు తోటపల్లి బ్యారేజి నిర్మాణంలో సర్వం కోల్పోయి ఆనాడు ప్రభుత్వ సహకారం అంతంత మాత్రమే లభించిందన్నారు. ఆనాడు ప్రభుత్వం వారు ఇంటిస్తలములు మంజూరు చేయగా ఈనాటికీ ఇల్లు నిర్మించుకోలేక పోయారని, అలాగే జీవనం కోసం తోటపల్లి బ్యారేజికు చేపల వృత్తిపై ఆధారపడి అంతంత మాత్రంగా జీవనం సాగిస్తున్నారన్నారు. తోటపల్లి బ్యారేజి మొత్తం గుర్రపుడెక్కతో మూతపడి ఉన్నదనిఈవిషయమై అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నప్పటికీ ఎటువంటిపరిస్కారం లభించలేదని కావున వెనువెంటనే తోటపల్లి బ్యారేజినందు గుర్రపుడెక్కను తొలగించి జీవనాధారమైన చేపల వేట జరుగునట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీ నిర్వాసితులమైన మాకు ఇల్లు నిర్మాణం కొరకు ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పివిటిజి అభివృద్ధి పథకంలో పిన్నింటి రామినాయుడు వలస గ్రామ ఆదివాసీ కుటుంబీకులను చేర్చిఆదుకావాలని కోరారు.

పెందుర్తి నియోజకవర్గ పరిశీలకునిగా దత్తి లక్ష్మణ్

విశాలాంధ్ర-కురుపాం: మాజీ గ్రంథాలయ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దత్తి లక్ష్మణరావు ను విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ పరిశీలకునిగా నియమిస్తూ ఆపార్టీ అధ్యక్షుడు కింజరాపు. అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా దత్తి లక్ష్మణరావు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యత సమర్థవంతంగా నిర్వ హిస్తానని అన్నారు. కురుపాం నియోజక వర్గంతో పాటుగా పెందుర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ భలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈగొప్ప నమ్మకం తనపై ఉంచి భాధ్యతలు అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ,కార్యదర్శి లోకేష్ ,రాష్ట్ర అద్యక్షుడు అచ్చెన్నాయుడు లకు క్రుతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, ఆప్కాస్ ఉద్యోగస్తులందరినీ రెగ్యులర్ చేయాలి సమాన పనికి సమాన వేతనం ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని మున్సిపల్ ఆఫీసు నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సిటూ కోశాధికారి గొర్ల వెంకటరమణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగవంశం శంకర్రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు అసెంబ్లీ సాక్షిగా అప్పటి ప్రతిపక్ష నేతఈప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు తేడా లేదని అందువలన మున్సిపల్ కార్మికుల రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. నేటికీ హామీ అమలు కాలేదు ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ హల్వాన్స్ క్లాప్ డ్రైవర్లలకు జీవో ప్రకారం 18500 జీతం చెల్లించాలని, రెండు నెలల జీతం సమస్యలు పరిష్కారం చేయాలని రెగ్యులర్ కార్మికులకు గతంలో సంక్రాంతికి ఇచ్చినటువంటి బట్టలకు కుట్టుకూలి ఎల్వాన్స్ ఇవ్వ లేదని బకాయి డీఏలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా 21న మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగువంట ఓర్పు ధర్నాను జయప్రదం చేయ వల సిందిగా కోరారు. కార్యక్రమంలో చీపురుపల్లి సింహాచలం. మల్లేశు. రాజేషు. పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమ వినతులు త్వరితగతిన పరిష్కారం చేయాలి: జేసీ

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్నకు చెబుదాం స్పందనకార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన వినతులకు అధికారులు త్వరితగతినపరిష్కారం చూపాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, కె.ఆర్.సి.సి. డిప్యూటీ కలెక్టరు కేశవనా యుడుతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్ర మంలో ప్రజలు తెలియజేసిన సమస్యల గురించి సంబంధిత జిల్లా, మండల అధికా రులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. అర్జీలపై సకాలంలో స్పందించి, చర్యలు తీసుకోవాలన్నారు. సాలూరు మండలం జిగిరాం గ్రామానికి చెందిన కుబిరెడ్డిరామారావుకు జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు వినికిడియంత్రాన్ని అందజేసారు. కార్యక్రమంలో ప్రజలు పలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 152 అర్జీలనుఅందజేసారని జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులు తెలిపారు. సీతంపేట మండలం గొర్రిమాడ గ్రామంలో ప్రజలకు కావలసిన త్రాగునీరు బావినుండి పొందుతున్నామని, బావినుండి బురదనీరు రావడంవలన అనారోగ్యానికి గురవుతున్నామని, మా ఊరు పైన కొండమీద నుండి వస్తున్న నీరు గ్రావిటీ ఫ్లో ద్వారా మంచినీరు పంపిణీచేసే విధంగా మాగ్రామానికి పథకం మంజూరు చేయవలసిందిగా వి.రాంప్రసాద్ గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. సాలూరు టౌన్ 24వ వార్డులో అగ్ని ప్రమాద జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా నడుపుచున్న న్యూ వెంకటేశ్వరా హెూటల్ ను తాత్కాలికంగా సీజ్ చేసి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా బీసాపు హైమా, విజయలక్ష్మిలు దరఖాస్తు అందజేశారు. పార్వతీపురం మండలం టోంకి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 18-3 లోగల తన భూమికి హద్దులు సర్వే చేయ వలసిందిగా ఎన్. మహాలక్ష్మి కోరారు.గరుగుబిల్లి మండలం కర్రివలస గ్రామానికి చెందిన వై.గంగమ్మ చెవిటి మిషన్ మంజూరు చేయాలని కోరారు.కొమరాడ మండలం సరుగుడుగూడ గ్రామంలో ఉన్న భూమిని 25 సంవత్సరాలుగా సాగు చేసుకుం టున్నామని ఆభూమికి డీపట్టాలు మంజూరు చేయాలని గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాధరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె నోటీసు

విశాలాంధ్ర-సాలూరు రూరల్: తమ సమస్యలకు పరిష్కారం చూపకపోతే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబరు 8 తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్& హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బలగ రాధ,శశికళ ఆధ్వర్యంలో స్థానిక సిడిపిఓ బి.సత్యవతికి సమ్మె నోటీసు అందించారు.ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ అంగన్‌వాడీ ల న్యాయపరమైన డిమాండ్ లు పరిష్కరించాలని కోరారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రాట్యుటీని అమలు చేయాలన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్ లను 5 లక్షలకు పెంచాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.పెండింగ్ లో ఉన్న అంగన్ వాడీ సెంటర్ అద్దె బిల్లులు,ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ

డా. శిరీషకు వీడ్కోలుపలికిన వైద్యసిబ్బంది

సీతానగరం మెడికల్ ఆఫీసర్‌గా

డాక్టర్ ఉషారాణి - కొత్త డాక్టరుగా పావణి



విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక ప్రాదమిక ఆరోగ్యకేంద్రంలో గత 50నెలలుగా విశేష సేవలు అందించి పిజిసీటు రావడంతో ఉన్నతచదువుకోసం వెళ్తున్న డాక్టర్ శిరేషకు పి హెచ్ సి వైద్యులు,సిబ్బంది, ఏఎన్ఎం లు,సచివాలయం ఆరోగ్య సిబ్బంది, పి హెచ్ సి కార్యాలయ సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశాకార్యకర్తలు తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. డాక్టర్ శిరీష సేవలను వారంతా కొనియాడారు. తనకు అన్నివిధాల సంపూర్ణ సహకారం అందించిన సీతానగరం మండలం లోని ప్రజా ప్రతినిధు లకు, అధికారులకు, ప్రజ లకు, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలి పారు. శిరీష సోమవారం రిలీవ్ కావడంతో ఇంతవరకు రెండో వైద్యులుగా ఉంటున్న డాక్టర్ ఉషారాణి మెడికల్ ఆఫీసర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదిలాఉండగా సీతానగరం పిహెచ్‌సిలో వైద్యులు శిరీష ఉన్నత చదువు కోసం వెళ్తుండగా ఖాలీ అయిన స్థానంలో రెండో వైద్యులుగా డాక్టర్ పావణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కౌన్సిలింగ్ ద్వారా ఆమె జాయిన్ అయ్యారు. మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని కొత్తగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పావణి తెలిపారు.

ఐటీడీఏ స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-సీతంపేట: జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా రాష్ట్ర గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణా సంస్థ ఆదేశాల మేరకు సీతంపేట ఐటిడిఎ పరిధిలో గల పాఠశాలల్లోని విద్యార్థులకు ఐటిడిఎ స్థాయి క్రీడా పోటీలను సోమవారం గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో నిర్వహించారు. వాలీబాల్, ఆర్చరీ, జావెలిన్ త్రో విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు సీతంపేట ఎంపిడివో గీతాంజలి, ఐటిడిఎ ఉప విద్యాశాఖాధికారి హాజరయ్యారు. పాఠశాల, క్లస్టర్ స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఐటిడిఎ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి 23వ తేదీన రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీటితో పాటు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, ఇతర పీడీలు పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

గంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు



విశాలాంధ్ర-పాచిపెంట: పాచిపెంట శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాచిపెంట ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా నాయకులు బాబ్జి , కొత్తవలస స్కూల్ ఉపాధ్యాయులు కృష్ణాజీ, శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సమత పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు సంతోసి కుమారి రిటైర్డ్ టీచర్ మన్మధరావు తదితరులు పాల్గొన్నారు తదుపరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు వారోత్సవాలను ఉద్దేశించి మాట్లాడారు. పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో లైబ్రేరియన్ కె. ఉదయ్ భాస్కర్ వారోత్సవాల్లో నిర్వహించే కార్యక్రమం వివరాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠకుల, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దకర్జ లో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం



విశాలాంధ్ర -పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలం ఇరిడి పంచాయితీ పరిదిలో గల పెద్దకర్జ గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎంపీడీవో సాల్మన్ రాజు ఇతర శాఖల అధికారులు ప్రదర్శించారు. సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులు కాకుండా 33 రకాల సంక్షేమ పథకాలలో ఎంత మంది లబ్ధిదారులు ఎంత మొత్తంలో లబ్ది పొందుతున్నారు వివరించారు. ఇందులో ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులు ఖాతాలో జమ చేసిన నగదు పాటు పరోక్షంగా ప్రజలకు ప్రభుత్వం ద్వారా కలిగిన ప్రయోజనాలు ముద్రించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా నగదు బదిలీ పరోక్ష ప్రయోజనాలు ద్వారా 4,69,459 కోట్ల రూపాయలు లబ్దిదారులకు అందించగా అందులో ఇరిడి పంచాయతీ పెద్దకర్జా కి సచివాలయం పరిదిలో అభివృద్ధి కార్యక్రమల గురించి దీనమయ్య వివరించారు. అనంతరం లబ్ధిదారుల సమక్షంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ ఆదేశాలు మేరకు ప్రతి ఇంటింటికి సందర్శన చేపట్టి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని మేల్కొలుపుతామని చెప్పారు. అనంతరం పార్టీ పెద్దలతో గ్రామంలో చర్చలు జరిపారు. వైసీపీ మండల బృందనేతలు సచివాలయం కన్వీనర్లు రథసారథులు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దీనమయ్య, పెద్దకర్జా సర్పంచ్ , ఎంపీడీవో సాల్మన్ రాజు, జడ్పిటిసి రాధిక, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరి, మల్లేశ్వరావు, మండల వ్యవసాయ చైర్మన్ ఏ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.బి.కెల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్



విశాలాంధ్ర-బెలగాం: రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులను దళారీల నుండి కాపాడాలని పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందజేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ,కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామమూర్తి నాయుడు, పోలువురౌతూ చంద్రశేఖర్ జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సమావేశం పెట్టి ఇలాంటివి జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరంవచ్చే రబి సీజనలో మొక్కజొన్న పంట జిల్లాలో పెద్ద మొత్తంలో పంట సాగుతుందని కావున నాణ్యమైన విత్తనాలను ఆర్బికే కేంద్రాల ద్వారా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడే ఆర్ బి కే ల ద్వారా మొక్కజొన్న విత్తనాలు సరఫరా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

సత్య కళాశాల ఎన్.సి.సి క్యాడెట్ల విజయాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక తోట పాలెం పరిధిలోగల సత్య డిగ్రీ &పీజీ కళాశాలకు చెందిన 2(ఎ) గర్ల్స్ బెటాలియన్, ఎన్.సి.సిబాలికల విభాగం నుండి సార్జంట్ వై . ధనలక్ష్మి, కాడెట్ ఓ. నందిని పంజాబ్ రూప్నగర్ లో జరిగిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పి హెచ్ హెచ్ పి& సి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ శిబిరం లో నవంబర్ లో పన్నెండు రోజుల పాటు పాల్గొన్నారు. ఈ శిబిరం లో జరిగిన జాతీయ సమైక్యతా అవగాహన కార్యక్రమం లో సార్జంట్ వై. ధన లక్ష్మి పాల్గొని నృత్య రూపం లో మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సంస్కృతిని ప్రదర్శించి కాంస్య పతకం సాధించడంతోపాటుప్రశంసా పత్రాలు పొందారు. ఈ విద్యార్థులు అనేక చారిత్రాత్మక ప్రదేశాలు ప్రసిద్ధమయిన ప్రదేశాలను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, సతీమణి ఎం. అనూరాధ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. వి. సాయి దేవ మణి మరియు కళాశాల బాలికల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం. సత్య వేణి విద్యార్థులను అభినందించారు.

జగ్గయ్యపేట పాఠశాల సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జగ్గయ్యపేట లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యావనరుల శాకాధికారి పి.బాలభాస్కర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన ఆయన, విద్యార్థుల వర్క్‌బుక్స్, చదవడం,రాయడం, చతుర్విద ప్రక్రియలు,మొదలగునవి పరిశీలించారు. అలాగే విద్యార్థుల హాజరు పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.

22న కలెక్టర్ తో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

ఎంపీడీఓ పట్నాయక్

విశాలాంధ్ర-వేపాడ : ఈ నెల 22న బుధవారం మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాథ్ పట్నాయక్ తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మండలంలోని 29 గ్రామపంచాయతీలలో గల పంచాయతీ సమస్యలతో పాటు ప్రజల సమస్యలు ఉంటే నేరుగా కలెక్టరికి ఫిర్యాదుచేసి తమ సమస్యలు పరిష్కరించు కోవాలని ఆయన తెలిపారు.

యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా పల్లి రాంబాబు

విశాలాంధ్ర-విజయనగరం: బిజెపి జిల్లా యువమోర్చా కార్యదర్శిగా పల్లి రాంబాబు నియమితులయ్యారు. విజయనగరం మండలం బడుకుండపేటకు చెందిన పల్లి రాంబాబును ఎంపిక చేస్తూ బిజెపి రాష్ట్ర యువమోర్చ విభాగం ఉత్తర్వులు సోమవారం జారీ చేసింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తగా విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అదేవిధంగా ఏబీవీపీ మీడియా ఇంచార్జిగా, సిటీ సెక్రటరీగా. స్టేట్ ఎగ్జిక్యూట్ కమిటీ మెంబర్ గా, జిల్లా కన్వీనర్‌గా పనిచేయడం జరిగిందన్నారు. బీజేవైఎంలో జిల్లా కార్యదర్శికి నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, జిల్లా బిజెపి అధ్యక్షులు నందకూటి ఈశ్వరరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పిల్ల నవీన్ కుమార్కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని శాఖాగ్రంథాలయంలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిసాయి. ఈముగింపు సందర్భంగా ఇటీవల జరిగిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది. గ్రంథాలయ అధికారి ఎస్.స్వామినాయుడు ఆద్వర్యంలో మొత్తం 24మంది విద్యార్థులకు బహుమతులను అందజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు రమేష్,మణి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ శాకా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సోమవారం జరిగింది గ్రంథాలయశాఖ అధికారి రామభద్ర రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంట్యాడ హైస్కూల్ హెచ్ఎం ఝాన్సీ కేజీబీవీ ప్రిన్సిపల్ జ్యోతి గంట్యాడ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం గంగాధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల పోటీలలో బహుమతి ప్రధానం చేశారు విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని విషయపరిజ్ఞానం పెంచుకోవాలని వక్తలు అన్నారు.

పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన సంజీవి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని పార్వతీపురం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సొండి.సంజీవి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంగోలులో జరుగు తున్నరాష్ట్ర కార్య వర్గ సమావేశం సందర్భంగా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర అధ్యక్షులను ఇతర నాయకులను జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలయటం జరిగిందని అనంతరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగిందన్నారు.

గర్భిణికి తొమ్మిది నెలలు మంచి ఆహారం, మానసిక ప్రశాంతత అవసరం

ప్రముఖ చిన్నపిల్లలు వైద్య నిపుణులు డా. వెంకటేశ్వరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తల్లి తన శిశువు గర్భంలో ఉండే తొమ్మిది నెలలు సరైన జాగర్తలు తీసుకోకపోవడం వల్లే తొమ్మిది నెలలు నిండకుండా తక్కువ బరువుతో పిల్లలు ముందుగా పుడుతున్నరు అని, దీనివల్ల వారు అనేక సమస్యలు తో బాధ పడుతున్నారు అని ప్రముఖ చిన్న పిల్లలు వైద్య నిపుణులు డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు తెలిపారు. వెంకట పద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రి మెచ్యూర్ డే వేడుకలు స్థానిక వెంకట పద్మ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నెలలు నిండకుండా పుట్టి, సరైన వైద్యం ద్వారా ఎటువంటి సమస్యలు లేకుండా జీవిస్తున్న చిన్నారులతో కేక్ కట్ చేయించారు. అనంతరం చిన్నారులుకి కేక్ తినిపించి, విద్య పరికరాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లో నేడు తొమ్మిది నెలలు నిండకుండా తక్కువ బరువుతో పుడుతున్న పిల్లలు శాతం ఎక్కువగా నమోదు అవుతుంది అని, వారిలో చాలా మంది అనేక రకాలు సమస్యలు తో బాధపడుతూ పుట్టిన పిల్లలు చనిపోతున్న పరిస్థితులు కూడా అధికంగా చూస్తున్నాం అని తెలిపారు. ఇందుకోసమే భారత ప్రభుత్వం పుట్టబోయే పిల్లలు వారోత్సవాలు పేరుతో వీరి మరణాలు రేటు తగ్గించడం తో పాటు ఇలాంటి జననాలు జరగకుండా తల్లిదండ్రులు కి అవగహన కల్పిస్తుంది అని తెలిపారు. గర్భిణీగా ఉండే తల్లి సరైన ఆహారం గాని, మానసిక ప్రశాంతత లేకపోవడం, అనారోగ్య సమస్యలు ఇతర కారణాలు ఉండడం తో పుట్టబోయే బిడ్డపై ఈ ప్రభావాలు పడి తొమ్మిది నెలలు నిండకుండా 600 గ్రాములు నుండి 900 గ్రాములు వరకు బరువుతో పుడుతున్నారు అని తెలిపారు. ఇలా పుట్టబోయే పిల్లలకు ఆ సమయంలో వెంటనే వైద్యం ప్రారంభించకపోతే అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితి తో పాటు బ్రతికే అవకాశాలు తక్కువగా ఉంటాయి అని తెలిపారు. ఇలాంటి వారిలో బుద్ధిమాన్యం, అవయవల్లో లోపం లాంటివి తలెత్తవచ్చు అని తెలిపారు. కబ్బాట్టి అలాంటి సమయం లో మంచి వైద్యం అందించడం ద్వారా వారిలో ఆరోగ్యం గా బ్రతికే అవకాశాలు మెరుగుపర్చవచ్చు అని తెలిపారు. గర్భిణీ గా ఉండే తల్లి తొమ్మిది నెలలు మంచి ఆహారం, సరైన విశ్రాంతి, మానసిక ఆందోళన లేకుండా ప్రశాంతంగా ఉంటే పుట్టబోయే బిడ్డ కూడా మంచి ఆరోగ్యంతో పుడతారు అని తెలిపారు. దీనికోసం ఎప్పటికప్పుడు వైద్యులు సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలి అని ఆయన తెలిపారు.

ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : గుమ్మలక్ష్మిపురం మండలం ఇరిడి పంచాయతీ, ఇరిడి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర సోమవరం నిర్వహించారు. కార్యక్రమం కి వచ్చిన అందరు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని స్టార్ట్ చేసారు. భారత ప్రభుత్వ పథకాల పరిపూర్ణతను, అమలు విధాన విజయాలను నిర్ధారించడానికి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంగా యాత్రను ప్రారంభించారు. ప్రభుత్వం ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన 'సమాచారం, విజ్ఞానం, వ్యక్తీకరించడం' (ఐఈసీ-ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) ప్రాతిపదికగా ప్రచార వాహనం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో 2024 జనవరి 5వ తేదీ వరకు 103 గ్రామ పంచాయి తీలలో జరుగుతుంది. ఒక ప్రచార వాహనాన్ని జిల్లాకు కేటాయించారు. 2047వ సంవత్సరం నాటికి అభివృద్ధి చెందిన భారత దేశం కావాలని భారత ప్రధాని నరేంద్ర మోడి లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అన్ని రంగాల్లో అమలు చేస్తున్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై అభివృద్ధి చెందిన భారత దేశం రూపకల్పన చేయాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, వంట సిలిండర్ల సదుపాయం, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగు నీరును పొందు టకు, ఆయుష్మాన్ భారత్‌బీ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనబీ దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ బీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)బీ పిఎం ఉజ్వల యోజన బీ పిఎం విశ్వకర్మబీ పిఎం కిసాన్ సమాన్ బీ కిసాన్ క్రెడిట్ కార్డ్ (%ఖజజ%)బీ పిఎం పోషన్ అభియాన్‌బీ హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్‌బీ గ్రామాల సర్వే, గ్రామ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ (స్వమిత్వ)బీ జన్ ధన్ యోజనబీ జీవన్ జ్యోతి బీమా యోజనబీ సురక్ష బీమా యోజనబీ అటల్ పెన్షన్ యోజనబీ పిఎం ప్రణామ్‌బీ నానో ఎరువులు, సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వంటి గిరిజన ప్రాంతాలకు సంబంధించిన నిర్దిష్ట పథకాలుబీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థుల భర్తీబీ స్కాలర్షిప్ పథకాలుబీ అటవీ హక్కు చట్టం క్రింద వ్యక్తిగత, కమ్యూనిటీ భూమి నిర్వహణ బీ వన్ ధన్ వికాస్ కేంద్రం: స్వయం సహాయక బృందాలను గుర్చి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం లక్ష్యం. వన్ ధన్ వికాస్ కేంద్రంకు రూ.25 లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతూంది. జిల్లాలో "గిరి పుత్ర" బ్రాండ్ క్రింద అటవీ ఉత్పత్తులను మార్కెటింగు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉండి ఇంకా నమోదు కాకపోతే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో వెంటనే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రచార రథం రోజుకు రెండు గ్రామ పంచాయతీలలో పర్యటించి అవగాహన కల్పిస్తుంది. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవించుటకు ప్రజల భాగస్వామ్యం విధిగా ఉండాలి. ఇందుకు అందరం "ప్రతిజ్ఞ" తీసుకోవాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ఒక్క పథకంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా యాత్ర సాగుతుంది. ప్రతి ఇంటికి విద్యుత్, నీరు వంటి బృహత్తర పథకాలు అమలు మాత్రమే కాకుండా ఆర్థిక అభ్యున్నతికి దోహదం చేసే అనేక కార్యక్రమాలలో అర్హులను చేర్చడమే ధ్యేయము. ప్రజలు సమీపంలోని బ్యాంకులకు వెళ్లి ఆర్థిక అభ్యున్నతికి దోహదం చేసే వివరాలు తెలుసుకోవచ్చని, ప్రచార వాహనం వద్ద సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం 1994 సంవత్సరం నుండి మహిళా సంఘం లో సీనియర్ సభ్యురాలు అయిన కద్రక కరమ్మను సన్మానంచేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సల్మాన్ రాజు, డాక్టర్ బుద్దేశ్వరరావు, జి..అమృత వీణ, జిఅనూష, సర్పంచ్ వాసుదేవరావు, ఎంపీటీసీ కద్రక మలేశ్వరావు తదితరులు హాజరయ్యారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న

విశాలాంధ్ర-విజయనగరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలను ప్రతి ఒక్క వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగల పోతన్న అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో సందర్భంగా సోమవారం గ్రంథాలయాల ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ రొంగలి పోతన్న మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి గ్రామం, ప్రతి వీధిలో ఉంటే విజ్ఞానం పెరిగి దేశం పురోభివృద్ధిలో నడుస్తుందని పేర్కొన్నారు. నవ్యాంధ్ర గ్రంథాలయం వ్యవస్థాపకులు పి.షణ్ముఖరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి విశ్వం, జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ గంద్రేటి శ్రీనివాసరావు, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, వసుమతి సన్యాసిరావు, బసవ మూర్తి, ఆర్ఎంపి వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి, కెవి రమణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి అభ్యర్థులను ఎంపిక చేయండి

ఎంపీడీఓ పట్నాయక్

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి అభ్యర్థులను ఎంపిక చేయాలని ఎంపీడీఓ పట్నాయక్ సూచించారు. మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆసక్తి ఉన్న 15 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులను ఎంపిక చేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు.ఈనెల 27వ తేదీ నుండి కుల గణన ప్రారంభమవుతుని, దీనికి సంబంధించి తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారం చేయాలన్నారు. గ్రామంలో మరుగుదొడ్డి లేని ఇల్లు గుర్తించి వారి వివరాలు వెంటనే తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇఒపిర్డి ఉమా మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగం సాధించిన యువకుడిని సన్మానించిన ఎంపీపీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాల వారోత్స వాల ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రంథాల యంలో పోటీ పరీక్షల మెటీరియల్ చదువుకుని ఆర్ ఆర్ బి ఉద్యోగం సాధించిన యువకుడు మోపాడ మోహన్ ను ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ గనివాడ సంతోష్ కుమారి, ఎంఈఓ 2 పాదం గణేష్ లక్ష్మీ తదితరులు సోమవారం సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎంపీపీ సోమేశ్వరరావు ప్రారంభించారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ తెలుగు టీచర్ వి.మల్లేశ్వరరావు, బొడ్డవర హైస్కూల్ తెలుగు టీచర్ ఎస్.శ్రీదేవి, లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ, జెడ్పిటీసీలు మాట్లాడుతూ విద్యార్థులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధికారులు కళ్ళు తెరిచి సమస్యలు పరిష్కరించాలి

పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు వేమలి చైతన్య బాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు గత నాలుగు రోజులుగా నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్నారు. కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరానికి వెళ్లి తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్యబాబు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మద్దెల ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాడుగుల భాను ప్రకాష్ తదితరులు మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు వేమలి చైతన్య బాబు మాట్లాడుతూ విద్యార్థులు కోసం నిరవధికంగా పోరాటం చేస్తున్న నాయకులు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని, ఎస్ ఎఫ్ ఐ నాయకులకు తెలుగుయువత తరపున అండగా ఉంటామని అన్నారు. పాలకులకు కనీసం చిత్తశుద్ధి లేదని ప్రజలు ఇప్పటికే నమ్మారని, అధికారులు కూడా అలానే ఉండటం దారుణమని అన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని సమస్యల పరిష్కారం కోసం కమిటీ వేయాలని అన్నారు. న్యాయమైన డిమాండ్లతో నాలుగు రోజులుగా నిరాహార దీక్షలో ఉన్న విద్యార్థి నాయకుల ఆరోగ్యం క్షీణిస్తున్నా అధికారులు ఇప్పటికీ కళ్ళు తెరవకపోవడానికి అర్థం ఎంటి అని ప్రశ్నించారు.

పేదవారికి భోజనం వడ్డించిన టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర- శృంగవరపు కోట: మొదటి కార్తీక సోమవారం సంద ర్భంగా ఎస్.కోటలోని అన్న క్యాంటీన్ నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి పేదలకు భోజనాలు వడ్డించారు. పేదల ఆకలిని తీర్చడమే లక్ష్యంతో శృంగవరపుకోట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట, పుణ్యగిరి రోడ్డులో మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం, కోళ్ల పైడితల్లమ్మ ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిర్విరామముగా శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ & మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో 110రోజులుగా కొనసాగుతున్న విషయం విదితమే. ఎస్.కోట నందమూరి బాలకృష్ణ సేవా సంఘం, నంద మూరి అభిమానులు, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో 300 మంది పేదలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉచితంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నందమూరి బాలకృష్ణ సేవా సంఘం సభ్యులు కోనదం శంకరరావు, కాపు అప్పారావు, బర్నికాన రమణ, కాపు చినబాబు, కనిశెట్టి ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ నానిగిరి రమణాజీ, బోనంగి జ్యోతి, సరస్వతి, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, ఎస్.కోట మండల ఐటీడీపీ అధ్యక్షులు గనివాడ బంగారు నాయుడు, ఎస్.కోట పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), యువత పెదగాడ రాజు, ఎస్.టి.ఆర్, మునగపాక అప్పారావు, బడిగంట నాగ రవీంద్ర, రొంగలి రమణ, బాలిన సత్యనారాయణ, బాలిన అప్పారావు, వసంత వెంకటరావు, వల్లయ్య, తిమిడి గ్రామ ఉప సర్పంచ్ బర్ల స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

- నేడు అన్న క్యాంటీన్ ను సందర్శించనున్న మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు..

ఎస్.కోటలోని పుణ్యగిరి రోడ్డులో టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ను మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు మంగళవారం సందర్శించనున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అన్న క్యాంటీన్ వద్ద ముందుగా విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ తదితరులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి కోరారు.

రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

సిటూ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి నాయుడు

విశాలాంధ్ర-వంగర : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రాజ్యం పేరుతో ,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకి తూట్లు పొడిచి తీవ్రమైన నష్టాన్ని చేస్తుందని, దీనికి కార్మికులందరూ రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం (బుద్ధి) చెప్పడానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ ,రామ్మూర్తి నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం నాడు వంగర కార్మిక సంఘం భవన నిర్మాణ కార్మికుల మండల మహాసభ ప్రచార సమావేశంలో ఈ మేరకు పిలుపునిచ్చారు. అదేవిధంగా మండలంలో సంగం ,వంగర ,సీతారాంపురం ,గ్రామాల్లో మహాసభ ప్రచార సభలో రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 30 లక్షల మంది కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేసిన కృషి ఫలితంగా 2009 నుండి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు సాధించుకున్నామని వివరించారు. 2009 నుండి 2018 వరకు పథకాలు ప్రభుత్వాలు సక్రమంగానే ఇచ్చిన పరిస్థితి ఉంది. 2019 నుండి రాష్ట్రంలో వై.యస్.ఆర్.సి.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి సంక్షేమ పథకాలైన పెళ్లికానుక, డెలివరీ, చనిపోయిన, హాస్పటలైజేషన్ వంటిపథకాలను పూర్తిగా నిలుపుదల చేసి, సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో వేలాది మంది కార్మికులకు క్లైమ్లు విడుదల చేయకుండా కార్మికులనుపట్టించుకోవడం లేదనీ ఆయన ఈ ప్రభుత్వం,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నాలుగున్నర ఏళ్లలో వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మిక సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ వై.యస్.ఆర్. భీమా పథకం అమలకు ఇన్సూరెన్స్ కంపెనీలకు 830 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ 450 కోట్లు మళ్లించి కార్మికుల సంక్షేమ గాలికి వదిలేసిందనిమండి పడ్డారు. 2019-2020లో వచ్చిన కరోనా సందర్భంగా అనేక రాష్ట్రాలలో ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు ఆర్థికంగా ఆదుకొన్నాయి, కానీ మన రాష్ట్రంలో జగన్మోహెన్రెడ్డి ప్రభుత్వం పనులు లేక, తినడానికి తిండి లేక వందలాది మంది కార్మికులు నిరాశ్రయులై, చనిపోయినా, పట్టించుకున్న పరిస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకు లేదనితీవ్ర విమర్శలు చేశారు.ఈ నేపథ్యంలో వంగరలో జరిగే మహాసభలో రాష్ట్ర, జిల్లా వ్యాప్త పోరాటాలతో పాటు స్థానిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జరుగు ఈ నెల 25, శనివారం ఉదయం 10 గం?లకు వంగర అంబేద్కర్ బొమ్మ నుండి జరుగు కార్మికుల ప్రదర్శన, బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అప్పలనాయుడు, ఆదినారాయణ, రామారావు, శ్రీనివాసరావు, త్రినాధ,విశ్వనాథం, గౌరునాయుడు, రాంబాబు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాలువల నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శ్రీకారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో వివిధ ప్రాంతాలలో 46 లక్షలతో నిర్మించ తలపెట్టిన రహదారులు, కాలువల నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శ్రీకారం చుట్టారు.6వ డివిజన్లోని సిఆర్‌నగర్ లో 18 లక్షల రూపాయలతో, జొన్న గుడ్డి ప్రాంతాల్లో 4.50 లక్షలతో, పద్మావతి నగర్ రెండో లైన్ లో 18 లక్ష రూపాయల తోనూ, 33వ డివిజన్ బమాక్స్ ప్రాంతం లో 5.50 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దడమే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ధ్యేయమని అన్నారు. ప్రతిచోట ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపనలు గాని ప్రారంభోత్స వాలను గాని చేస్తూ నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతు న్నారన్నారు. దీనివల్లనే ప్రధాన జంక్షన్లు ఆకర్షణీయంగా దర్శనమిస్తున్నాయన్నారు. పేద ప్రజల ఆకలి బాధలను తీర్చేందుకు ఆరు చోట్ల ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకుని 46 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. డిప్యూటీ మేయర్ లయా యాదవ్, స్థానిక కార్పొరేటర్లు ఆల్తి సత్యకుమారి, ఎన్ని లక్ష్మణరావు, ఎవర్ణ విజయ లక్ష్మి, జివి రంగారావు మాట్లాడుతూ తమ డివిజన్లలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే తమ డివిజన్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. గతంలో తాగునీటి అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కాని ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వీయ పరిరక్షణలో రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, మారం బాల బ్రహ్మారెడ్డి, ఆల్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసర సరుకులు అందచేత

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక తిరు కుటుంబ దేవాలయంలో మెత్రాసన బిషప్ ఆదేశానుసారం విచారణ గురు అయిన వినోద్ కుమార్ చేతుల మీదుగా పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని పునీత విన్సెంట్ డి పాల్ సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గోపాలనాయుడు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చింతాడ చంటి సెక్రటరీ సామల ప్రసాద్ ట్రెజరర్ సంకిలి సురేష్ బాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఏకశిలపై వెలసిన శ్రీ బ్రాహ్మలింగేశ్వర స్వామి ఆలయం

ఆలయ రాతి కట్టడానికి ఐదు వందల ఏళ్ళ చరిత్ర అయినా పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు దాతల సహకారంతో చివరి దశకు చేరిన సుందరీకరణ పనులు లిభక్తులను ఆకర్షిస్తున్న కొండగుళ్ళు దేవాలయం

విశాలాంధ్ర-వేపాడ : ఆలయ చరిత్ర చాలా గొప్పదే. భక్తుల ఆదరణ మాత్రం కొరవడింది.500ఏళ్ళ చరిత్ర గల స్వయంభూ దేవాలయం ఇది. ఏక శిలపై వెలసిన ఈ దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదరణ కొరవడి జీర్ణస్థితిలో ఉండగా కొంతమంది భక్తుల ఉదారత వల్ల అద్భుతంగా పునః ప్రతిష్ట జరుగుతోంది. వివరాల్లోకి వెలితే మండలంలోని గుడివాడ రెవిన్యూలో గుడివాడ,కరకవలస,చామలాపల్లి తదితర గ్రామాల కూడలిలో ఏక శిలపై వెలసిన శ్రీ బ్రాహ్మలింగేశ్వర స్వామి ఆలయం స్వయం భూ ఆలయంగా ఎంతో ప్రసిద్ధి గాంచింది. ఈ ఆలయానికి ఐదు వందల ఏళ్ళ చరిత్ర ఉన్నప్పటికీ భక్తుల ఆదరణతో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆదరణ కూడా కొరవడడంతో అర్చకుడితో పాటు దేవుడు కూడా పస్తులుంటున్నారనడంలో సందేహం లేదు. ఏడాదంతా పెద్దగా భక్తుల సందర్శన లేకున్నా కార్తీక మాసంలో మాత్రం భక్తుల తాకిడి అధికంగానే ఉంటుంది. రాబడి అంతగా లేక ఆలయ అభివృద్ధి జరగక దేవాదాయ ధర్మాదాయ శాఖ కూడా పట్టించుకోక పోవడంతో రాను రాను ఆలయం జీర్ణస్థితికి చేరుకుంటోంది. అయితే పూర్తిగా రాతి కట్టడం కావడం వల్ల పైపైన మెరుగులు కొరవడి పైకి మాత్రం పాత బడిపోయిన ఆలయంగా కనిపిస్తున్నప్పటికి ఎక్కడా చెక్కు చె దిరిన దాఖలాలు లేవు. కాగా ఆలయ అర్చకులు లట్టాల శంకరశర్మ, ఆయన కుమారుడు పవన్, కరకవలస గ్రామానికి చెందిన వైసీపీ నేత దుల్ల అప్పన్న తనయుడు దుల్ల దివాకర్, గుడివాడ గ్రామానికి చెందిన బూసరి సింహాచలం నాయుడు తదితరులు ఆలయ సుందరీ కరణ పనుల నిర్వహణకు చేసిన యోచన సత్ఫలితాలు ఇస్తోందని చెప్పవచ్చు. కొంతమంది దాతలు భక్తుల సహకారం లభించడంతో ఇటీవల ఆలయ సుందరికరణ పనులకు శ్రీకారం చుట్టారు.







ఏక శిలపై గల ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీ బ్రాహ్మలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ సత్యనారాయణ స్వామి, షిర్డీసాయి, ఆంజనేయ ఆలయం, నవగ్రహాలు ఉండగా ముందుగా వాటన్నింటికి పెయింటింగ్ పనులు పూర్తి చేసారు. ఆలయ సమీపంలో గల పార్వతి పరమేశ్వరుల విగ్రహాలను ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. మెట్లకు కూడా రంగులు వేశారు. విద్యుద్దీకరణ పనులు కూడా చేపట్టారు. ఆలయం ముందున గల కోనేరు చుట్టూ ప్రస్తుతానికి మట్టిరోడ్డు వేశారు. కోనేరు గట్టు చుట్టూ రాతి కట్టడానికి త్వరలో స్వీకారం చుట్టనున్నారు. ఇదిలా ఉండగా కార్తీకమాసం మొదటి సోమవారం భక్తులు అధికసంఖ్యలో తరలి రాగా మిగిలిన సోమవారాలు, కార్తీక మాసం మొత్తం ఇక్కడ పిక్ నిక్ లు కూడా భారీగా జరగనున్నాయి. ఈ ఆలయానికి రెండు ఎకరాల భూమి ఉన్నప్పటికీ సాగుదారుల సహకారం లేకపోవడాన్ని కూడా ఎండోమెంట్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. భవిష్యత్తులో భక్తుల తాకిడి పెరిగి ఆదాయం కూడా అధికంగా వచ్చే అవకాశం ఉండొచ్చు.

విశాలాంధ్ర

రియల్ వ్యాపారుల దందా..!

పంచాయతీకి ఇవ్వాల్సిన 10శాతం భూమిని అప్పగించని వైనం

కాళ్ళరిగేలా తిరుగుతున్న సర్పంచ్

విశాలాంధ్ర-జామి: ఎక్కడైనా లేఅవుట్ వేస్తే నిభందనల ప్రకారం లేఅవుట్‌లో 10శాతం భూమిని స్థానిక పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయించి అప్పగించాలి. ఈభూమిని పంచాయతీ తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. అయితే మండలంలోని అట్టాడ గ్రామంలో లేఅవుట్‌లో స్థలం కేటాయించిన గత ఆరేళ్ళుగా సదరు స్థలాన్ని పంచాయతీకి అప్పగించలేదు. దీంతో స్థానిక సర్పంచ్ కాళ్ళరిగేలా లేఅవుట్ దారుల చుట్టూ తిరుగుతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని శివారు గ్రామమైన అట్టాడలో దాదాపు 33 ఎకరాలలో భారీ లేఅవుట్‌ను భీముని పట్నం సొసైటీ పేరుతో ఏర్పాటు చేసారు. నిబందనల మేరకు పంచాయతీనుంచి అనుమతులు తీసుకున్నారు. అలాగే పంచాయతీకి కేటాయించాల్సిన దాదాపు 3ఎకరాలను పంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ కూడా చేసారని ప్రస్తుతం సర్పంచ్ పోతల అమ్మన్న దొర చెబుతున్నారు. కానీ సదరు లేఅవుట్‌కు వాచ్‌మేన్‌లను ఏర్పాటుచేసి ఎవరిని లేఅవుట్ లోనికి రానివ్వడం లేదు. తమకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించేందుకు సైతం సర్పంచ్‌కు అనుమతించడంలేదు. పంచాయతీకి కేటాయించిన స్థలంలో ప్రస్తుతం పలురకాల చెట్లు ఉన్నాయని, వాటి ఫలాలు సైతం పంచాయతీకి ఇవ్వడంలేదని సర్పంచ్ ఆరోపిస్తున్నారు. కనీసం ఎక్కడ స్థలం ఉందో తనను చూడనివ్వడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇది అత్యంత దారుణం : పోతల అమ్మన్నదొర, సర్పంచ్

మాపంచాయితీకి చెందిన భూమిని నన్ను చూడనివ్వడంలేదు. అడిగితే ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అసలు పంచాయతీకి కేటాయించిన భూమి ఉందో లేక అమ్మేసుకున్నారో అర్థం కావడంలేదు. సొసైటీ దారుల తీరు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసారు. అవసరమైతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాను.

పరిశీలన చేస్తాం : శ్రీదేవి, ఇవోపిఆర్‌డి

లేఅవుట్‌కు సంభందించిన 10శాతం భూమి రిజిస్ట్రేషన్ చేసారు. అయితే ఈభూమిపై సర్పంచ్ ఫిర్యాదు చేసారు. ఈభూమి ఉందో లేదో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తాం. పంచాయతీ స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకుంటాం.

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

డెమొక్రటిక్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీను

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డెమొక్రటిక్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను డిమాండ్ చేసారు.సోమవారం మండలంలో పర్యటించిన ఆయన లొట్లపల్లి,కుమరాం,జామి, అలమండ ఉన్నత పాఠశాలలతోపాటు జామిలోని ఎబినగర్,బలరాంపురం ప్రాథమిక పాఠశాలలకువెళ్ళి ఉపాధ్యాయులతో మాట్లాడి వారిసమస్యలను తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే సంఘం సభ్య నమోదును నిర్వహించారు. అనంతరం జామిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిజిటీలకు పూర్తిస్థాయి స్కేల్ ఇస్తామన్న రాష్ట్ర విద్యాశాఖామంత్రి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎపిపిఎస్ భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కంది వెంకటరమణ, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కోరాడ రమణ, పడాల వెంకటరమణ, అసోషియేట్ అధ్యక్షుడు పి.సతీష్, ఉపాధ్యక్షులు శర్మ, జిల్లా కౌన్సిలర్‌లు గుండాల శ్రీనివాసరావు, నారంనాయుడు,ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులంతా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి : జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పిలుపు నిచ్చారు. ఇప్పటికే తమ పేరు జాబితాలో నమోదు చేసుకున్నట్లయితే దానిని సరిచూసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రచారోద్యమాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఓటరు జాబితాలో తాను కూడా పేరు నమోదు చేసుకున్నానని పేర్కొంటూ ఏర్పాటు చేసిన గోడపత్రికపై సంతకం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవడంతో పాటు ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యతగా పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తుతం చేపట్టిన సంక్షిప్త ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటుహక్కు లేనివారు కొత్తగా నమోదు చేసుకోవడం, ఇప్పటికే పేర్లు కలిగి వుండి చిరునామాలు, ఒక చోటు నుంచి వేరొక చోటికి ఓటు మార్పు, ఓటరు గుర్తింపుకార్డులు పొందడం వంటి సేవలు పొందవచ్చన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.సూర్యకళ, తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏ.ఓ. దేవ్‌ప్రసాద్ తదితరులు ప్రచార గోడపత్రికపై సంతకాలు చేశారు.

న్యాయమే గెలిచింది

బానాది ఎంపీటీసీ గొంప తులసి

విశాలాంధ్ర-వేపాడ: టిడిపి అధినేత జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ హైకోర్టు మంజూరు చేయడం హర్షనీయమని బానాది ఎంపీటీసీ గొంప తులసి అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకట్రావు ఆదేశాల మేరకు సోమవారం బానాది ఎంపీటీసీ గొంప తులసి ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్రంలో గల వైసిపి అరాచక పాలనలో సైతం న్యాయమే గెలిచిందని, రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంథాలయం లో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జే.త్రినాథరావు స్థానిక ఎస్. ఐ. అర్ రమేష్ హాజరు అయ్యారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి కొంత సమయాన్ని కేటాయించాలని, గొప్ప గొప్ప వాళ్ళందరూ గ్రంథాలయాలను వినియోగించుకున్నారు . కావున మీరు పుస్తక పఠనం నిరంతరం కృషి చేయాలని సూచించారు. స్థానిక ఎస్. ఐ అర్.రమేష్ మాట్లాడుతూ గ్రంథాలయం ఆవశ్యకత పుస్తక ప్రాముఖ్యత తెలియజేశారు. వారోత్సవాలు గెలుపొందిన వారికి త్రినాథరావు, రమేష్, రిటైర్డ్ ఎంఈఓ ఎం.సత్యన్నారాయణ స్థానిక హైస్కూల్ హెచ్.ఎం ఎస్.ఎస్.రమేష్, క్రాఫ్టు టీచర్ కే.విస్సు, వేకటేస్వర కాలేజ్ ప్రిన్సిపాల్ సి.హెచ్. తిరుపతిరావు, కాలేజీ లెక్చర్స్ టి.రామారావు చేతుల మీదగా బహుమతులు అందజేశారు.

హైకోర్టు తీర్పు హర్షణీయం: గొంప కృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : టీడీపీ అధినేత చంద్రబాబు నాయు డుకి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం హర్షణీయమని, ఈ తీర్పుతో నిజం గెలిచిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ వ్యాఖ్యానించారు. చంద్రబాబుకి బెయిలు మంజూరు కావడంతో సోమవారం రాత్రి టీడీపీ నాయకులతో కలిసి షిర్డీసాయి ఆలయంలో గొంప క్రిష్ణ ప్రత్యేక పూజలు చేశారు. బాణాసంచా కాల్చిన అనంతరం మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గొంప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. చంద్రబాబు నాయుడు పై రాజకీయ కక్షతో ఎన్ని కేసులు పెట్టినా చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిలా బయటకొస్తారన్నారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పైడి బాబు, జుత్తాడ రామసత్యం, గోపాలపల్లి సర్పంచ్ ఆడారి మహేశ్వరరావు, ఎస్ కోట పట్టణ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మాదిబోయిన మంగరాజు, గొర్లి నాగరాజు, సేనాపతి గణేష్, సిరికి రమణ, ఆడారి రమేష్, ఎర్నాయుడు, శివ, లగుడు ఎర్నాయుడు, గోగాడ వెంకటప్పారావు, జి.సన్యాసి నాయుడు, సీతంపేట బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులకు, రాష్ట్ర ప్రజలకు పండగ రోజు

టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టులో బెయిల్ రావడం పట్ల విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున హర్షం వ్యక్తం చేశారు. ఇది టీడీపీ శ్రేణులకు పండగ రోజు అని, రాష్ట్ర ప్రజలకు వరమని తెలిపారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా సైకో ముఖ్యమంత్రి అన్యాయంగా జైల్లో పెట్టించారని ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాడని.. ఆయనలాగే అందరూ ఉండాలని తమ నాయకుడిపై ఏ ఆధారాలూ లేని కేసులు బనాయించి 50 రోజులు జైల్లో పెట్టించారని తెలిపారు. కాస్త ఆలస్య మైనా చివరికి సత్యమే గెలిచిందన్నారు. 22 నెలల్లో ఒక్క ఆధారమైనా చూపించలేదని.. ఇంకా ఎన్ని రోజులు అతను జైల్లో ఉంచాలని హైకోర్టు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు. ఇది ప్రజా విజయమన్నారు. ఇద్దరి ప్రభంజనాన్ని జగన్ తట్టుకోలేరని.. ఆరు నెలల్లో ఆయన గద్దె దిగడం తథ్యమని చెప్పారు. గద్దె దిగిన వెంటనే జగన్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు, మహంతి అప్పలనాయుడు, ముల్లు రమణ, రౌతు నారాయణ రావు, గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాడంగిలో 56 జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు వేడుక

విశాలాంధ్ర-తెర్లాం: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్.దుర్గా ప్రసాద్ మరియు పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రవి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14నుండి నవంబర్ 20 వరకు మొత్తం ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాలు, విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాలలో అన్ని విధాలా సహకరించిన ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధకారులకు, పాత్రికేయ పెద్దలకు,మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారి ఎం రాజేశ్వరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ రావు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ ఈ గ్రంథాలయ వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశం తెలుపుతూ గ్రంథాలయం అందరూ ఉపయోగించుకోవాలి అని తద్వారా సమాజ అభివృద్ధికి పునాది అవుతాము చూచిస్తూ గ్రంథాలయంతో వారికీ ఉన్న అనుభవాలను విద్యార్థిని, విద్యార్థులకు తెలుపుతూ గ్రంథాలయం ఏవిధంగా వినియోగించుకోవాలి అనే విషయం పై పలు సూచనలు తదుపరి ముఖ్య అతిథులు చేతులు మీదగా వారికీ బహుమతి రూపంలో సర్టిఫికేట్స్ మెడల్స్ బుక్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బాడంగి గ్రంథాలయాలధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం గ్రంథాలయాలను ప్రజలలోకి తీసుకొని వెళ్ళాలి దీనిని ద్వారా సమాజ అభివృద్ధికి పునాది వేసిన వాళ్ళం అవుతాము అని తెలుపూ మాతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు,ఉపాధ్యాయులు, పెద్దలు, పాత్రికేయ పెద్దలు, యువత విశేషమైన కృషి అందించారు. మరి ముఖ్యంగా పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రవి బాబు రాత్రి పగలు అని తేడా లేకుండా గ్రంథాలయ వారోత్సవాల విజయవంతం చేయడంలోనే కాకుండా ప్రతీ అడుగడుగు వెన్నంటే ఉంటూ ముందుకు నడిపించారు వారికీ బాడంగి గ్రంథాలయం తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థిని విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో టిడిపి నాయకులు బలంగా పనిచేయాలి

విశాలాంధ్ర-సీతంపేట: వైసీపీ అరాచక పాలన అంతమొందించేందుకు క్షేత్ర స్థాయిలో బలంగా పనిచేయాల్సిన అవసర ముందని టిడిపి నేత పాలకొండ నియోజకవర్గ నాయకురాలు పడాల భూదేవి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.సోమవారం సీతంపేటలో తన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో నారా చంద్రబాబు నాయుడు గారికి ఈరోజు రెగ్యులర్ బెయిల్ రావటం చాలా పెద్ద విజయమని న్యాయమే గెలిచింది అని పడాల భూదేవి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 105 పోలింగ్ బూత్ ల పరిధిలో ఓటర్ల జాబితా పరిశీలించుకోవాలని సూచించారు. ఏ తప్పు చేయని చంద్రబాబు పై కేసులు పెట్టి కక్ష సాధింపుకు పాల్పడుతున్న వైసిపికి సాగనంపాలన్నారు. మాజీ ఎంపీపీ సవర కుంపి, మాజీ జెడ్పీటీసీ,కోలక రసూల్ మాజీ ఎంపీటీసీ బిడ్డిక జయలక్ష్మి, సీనియర్ నాయకులు సవర మంగయ్య, సవర కూర్మారావు,బిడ్డిక శ్రీనివాస్. ఎం. మోహన్, యువసైన్యం సభ్యులు సవర శిమ్మయ్య, పువ్వల ఖగేశ్వరరావు,సవర బాలరాజు, కుంబ్రిక దుర్గారావు, బిడ్డిక ప్రసాద్, కె చిన్నారావు, నిమ్మక బాలరాజు, నిమ్మక మెత్తయ్య,ఊయక మంగయ్య ,మురళీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

డబ్బు ఖర్చు పెడుతున్నా కనిపించడం లేదా?

విశాలాంధ్ర-గజపతినగరం: రోడ్లు నిర్మాణానికి మరమ్మతులకు ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. సోమవారం గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి జరగలేదన్నారు తమ ప్రభుత్వ హయాంలో అన్ని రోడ్లకు మహర్దశ ఏర్పడిందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు బూడి వెంకటరావు కరణం ఆదినారాయణ సామంతుల పైడిరాజు మండల సురేష్ బెల్లాన త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు:

అగ్నిప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వితరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ, మరుపల్లి గ్రామంలో కొద్ది రోజుల కిందట సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన గిరిజన బాధితులను ఇండియన రెడ్ క్రాస్ సొసైటీ ఎస్.కోట సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ సభ్యులు సోమవారం పరామర్శించారు. బాధితులకు సంస్థ తరపున టార్పాన్లు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంసీ మెంబర్ దొడ్డి సూర్యారావు, ఎస్.కోట సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ పి.వరలక్ష్మి, కోశాధికారి శ్రీనాధుల వెంకన్నబాబు, ఎంసీ మెంబర్ జోగారావు మాస్టర్, కార్యదర్శి జి.ధనుంజయ్ పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం చేయాలి

ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకుస్పందన కార్యక్రమా న్ని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సోమవారం న నిర్వహించారు. ప్రజలనుండి జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. స్పందనకార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 31 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదు దారులసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, దిశ డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు కే.కే.వి. విజయనాథ్, ఈ. నర్సింహమూర్తి, డిసిఆర్బీ ఎస్ఐలు వాసుదేవ్, ప్రభావతి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గజపతినగరం శాఖ గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాలు ముగింపు సందర్భంగా గ్రంథాలయ అధికారి యజ్ఞల స్వప్న ఆధ్వర్యంలో పిల్లలకు క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి గజపతినగరం మండల విద్యాశాఖ అధికారి ఎస్ విమలమ్మ చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా విమలమ్మ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలు గ్రంథాలు చదివే అలవాటు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గజపతినగరం గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ మరియు విశ్రాంత ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూములు రీ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర-గజపతినగరం : : మండలంలోని ముచ్చర్ల గ్రామంలో భూముల సర్వేకు అందరు సహకారం అవసరమని జడ్పిటిసి గార తవుడు అన్నారు సోమవారం ముచ్చర్ల గ్రామంలో జగనన్న భూముల ఈ సర్వే కార్యక్రమాన్ని జడ్పిటిసి గార తౌడు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వే ఒక బృహత్తర కార్యక్రమమని అన్నారు ఇది విజయవంతం కావడానికి అందరు సహకారం అవసరమని కోరారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గ్రామ సచివాలయ సర్వేయర్ పాల్గొన్నారు.

శివాలయాలలో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పాచిపెంట : కార్తీక మాసం తొలి సోమవారం రావడంతో శివాలయాలకు భక్తులు పోటెత్తారు. మండల కేంద్రమైన మల్లికార్జున స్వామి ఆలయంతో పాటు కర్రివలస కరి చర్మండేశ్వ రాలయం గురు నాయుడుపేట నందీశ్వరాలయం.వద్ద మంచాడవలస గోకర్ణేశ్వరాలయం వద్ద భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తుల సందడితో ఆలయాలు కిటకిటలాడాయి ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు పూజలు నిర్వహించే అభిషేకాలు చేశారు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందజేశారు సాధారణ భక్తులతో పాటు శివ స్వాములు అయ్యప్ప స్వాములు సందడి ఆలయాల వద్ద ప్రత్యేక ఆకర్షణగా కనిపించింది

పెదకాద లో జగన్ ఎందుకు కావాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల పరిధిలో గల పెదకాద గ్రామం లో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున సమక్షంలో జండా ఆవిష్కరణ జరిగింది. పేద ప్రజలకు ప్రస్తుతం అందిస్తున్న పథకాలు కొనసాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి రావాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా పెదకాద గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఈయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి నేటి వరకు నవరత్నాలు పేరిట వివిధ పథకాల ద్వారా కుల మతాలకు, పార్టీలకు అతీతంగా నేరుగా లబ్ధిదారుని ఖాతాలోనే నగదు జమ చేయడం జరిగిందన్నారు. వాలంటీర్ల, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, జే సి ఎస్ సమన్వయకర్త మహాదేవ ఫణీంద్రుడు, సర్పంచ్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు.

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో 56వ జాతీయ వారోత్సవాలు ఈనెల 14 నుండి ప్రారంభమై సోమవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఎస్ వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రఫూఫ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులంతా పుస్తకాలపై ఆసక్తి చూపాలన్నారు. పుస్తకాలను చదవడం వల్ల మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన ,చిత్రలేఖనం, పాటల పోటీలు, క్విజ్ తదితర పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ బి దామోదర్ రావు ఇన్చార్జి లైబ్రేరియన్ ఆర్ వేణుగోపాలరావు ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మన్యంజిల్లా ఆసుపత్రిలో ఆప్తాలమిక్ సదరం ధృవీకరణ పత్రాలకు మోక్షం కలగదా?

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ అదేశాలుసైతం భేఖాతరు

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రభుత్వం వికలాంగులకు చేయూత నివ్వడానికి ఎప్పటికప్పుడు సదరంక్యాంపులు పెద్ద ఎత్తున పెట్టి అర్హులకు వికలాంగ ధృవీకరణ పత్రాలను జారీచేస్తూ పింఛన్లు అందజేస్తుంది. కానీ పార్వతీపురం మన్యం జిల్లాఆసుపత్రిలో ఆప్తాలిమిక్ వైద్యుల(కంటి వైద్యనిపుణులు)ఆధ్వర్యంలో సదరం తనిఖీలుజరిగి రెండున్నర నెలలు గడిచిన ఒక్కరికీకూడా ధృవీకరణపత్రాలను జారీ చేయక పోవడం గమనార్హం. పలువురు రోజు ఆసుపత్రికి విచ్చేసి తమ ధృవీకరణ పత్రాల గూర్చి అడుగుచుండగా రేపు, ఎల్లుండి వస్తాయని ఇలా చెప్పిపంపిస్తున్నారుతప్ప ఇచ్చే దాఖలాలు కనిపించలేదు. గట్టిగా అడిగినవారికి విజయవాడ నుండి రావడానికి సమయం పడుతుందనిచెప్పి పంపిస్తున్నారు. దీనిపై విశాలాంధ్ర దృష్టికి కొంతమంది సోమవారం ఆసుపత్రివద్ద చెప్పగా దీనిపై విశాలాంధ్ర ఆరాతీయగా అసలు విషయం బయట పడింది. ఇక్కడ ఇద్దరువైద్యులకు ఆప్తాలమిక్ ధృవీకరణ పత్రాలను జారీ చేసే అధికారం ఇస్తూ వారిద్దరికీ డిజిటల్ సైన్ కల్పించారు. అసలుసమస్య ఇక్కడే ఏర్పడినట్లు తెలిసింది. గతరెండున్నర నెలలు నుండి కంటివైద్య నిపుణులు డాక్టర్ సుకుమార్ కు చెందిన డిజిటల్ సైన్ సాంకేతికపరమైన సమస్యవల్ల పనిచేయడం లేదు. దీనిస్థానంలో ఆయన మరలా డిజిటల్ సైన్ కోసం రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు రాలేదు.మరో కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్యామలకు కూడా డిజిటల్ సైన్ ఉన్నప్పటికీ ఆమెకు ఇటీవల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు రెండు నెలలు పాటు హాజరయ్యారు.దీంతో ఆమె వద్ద ఉన్న డిజిటల్ సైన్ డాక్టరు సుకుమార్ కు ఇవ్వడానికి అంగీకారం తెలపనందున సమస్య జటిలమైనది. ప్రస్తుతపరిస్థితుల్లో వికలాంగ పింఛన్ లేదా సాదారణ పింఛన్ లేదా ఇతర పింఛన్లు ఏవైనా మంజూరు కావాలంటే కనీసం రెండునెలలముందు వార్డు/గ్రామ సచివాలయంలోదరఖాస్తు చేయాలి. వైఎస్సార్సీపీ ప్రభుత్వఆదేశాలు ప్రకారం జూలై, జనవరి నెలల్లోనే కొత్త పింఛనులను ఇస్తున్న సంగతి తెలిసిందే.కాబట్టి జిల్లా ఆసుపత్రిలో ఆప్తాలమిక్ వైద్యుల డిజిటల్ సైన్ కారణంగా, వైద్యుల సమన్వయలోపంతో జిల్లాలో ఆప్తాలమిక్ సదరంతనిఖీలు పూర్తిచేసిన ధృవీకరణపత్రాల అందక చాలామంది జనవరిలో విడుదల చేసే కొత్త పింఛన్లు కోల్పోయే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవిని సోమవారం వివరణకోరగా ఇద్దరు కంటివైద్య నిపుణులలో డాక్టరు సుకుమార్ సదరంతనిఖీలు నిర్వహించారని, ఆయన డిజిటల్ సైన్ పనిచేయని కారణంగా సమస్య ఏర్పడినట్లు తెలిపారు. ఇంకో కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్యామలకు కూడా డిజిటల్ సైన్ ఉందని, ఆమె ఇటీవల రెండు నెలలు జగనన్న ఆరోగ్య సురక్షకు వెళ్లడంతో ఆమె సదరం ధృవీకరణ పత్రాలను జారీ చేయలేదన్నారు. దీనిపై ఇప్పటికే పలు సార్లు చర్చించిన సమస్య పరిష్కారం జరగలేదని,మంగళవారం దీనిపై ఇద్దరు వైద్యులను సంప్రదించి సమస్య పరిష్కారం చేస్తానని, తనిఖీలు నిర్వహించిన అర్హులకు వికలాంగ ధృవీకరణ పత్రాలను జారీ చేసే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

స్పందన వినతులు పున:పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం : మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 8న కలెక్టర్ మేజిస్ట్రేట్ వారు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వచ్చిన 48 వినతులను పునఃపరిశీలన చేశారు. తెర్లాం గ్రామమునకు సంబంధించిన షెడ్యూల్ కులముల వారు నిర్మించవలసిన వీధి రోడ్డు పై బాత్రూంలు, మోటార్లు, చెత్త కుప్పలు వేయడం వలన ప్రజలు నడవడానికి మరియు వాహనములు వెళ్లలేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని పరిష్కారం చూపాలని కోరారు. ఈ విషయమై గౌరవ ఎంపీడీఓ గారు మాట్లాడుతూ సర్వేయర్, పోలీసు వారిని పంపి పరిశీలన చేస్తామని తెలపడం జరిగింది.

ప్రతీ విద్యార్థి గ్రంథాలయాల పట్ల ఆసక్తి చూపాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరీశ్వరి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రతీ విద్యార్థి గ్రంథాలయాల పట్ల ఆసక్తి కనపరచాలని మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి అన్నారు. స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పుస్తక పఠనం అనేది ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని, పోటీ పరీక్షలలో ఉత్తమ స్థాయిలో నిలవాలంటే ప్రతి విద్యార్థి పుస్తక పఠనం తప్పక చేయాలని అటువంటి పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ ఉచితంగా అందుబాటులో ఉంచుతుందని ఈపుస్తకాలను ప్రతి విద్యార్థి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరుపుకోవటం జరిగిందని ఈ వారోత్సవాలలో పుస్తక పఠనం మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన, గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం, కవి సమ్మేళనాలు, సెమినార్లు,నపాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన, వక్రత్వ, క్విజ్,క్రీడల పోటీలు, దిశా చట్టం మహిళా సాధికారత పై చర్చ తదితరకార్యక్రమాలునిర్వహించడంఆనందదాయకమన్నారు.గ్రంథాలయాలు విజ్ఞానజ్యోతులని వాటిని ఉపయోగించుకొని విద్యార్థిని ,విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

శాఖ గ్రంథాలయ అధికారి స్వర్ణకుమారి ఆధ్వర్యంలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-బొబ్బిలి: శాఖ గ్రంథాలయంలో, గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి స్వర్ణకు మారి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులకు నిర్వహిస్తున్న వారోత్సవాలకు విశేష స్పందన సోమవారం సోమవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పాఠశాల విద్యార్థులు,పాఠకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినట్లు, లైబ్రేరియన్ స్వర్ణకుమారి విలేకరులతో అన్నారు.

ఎంపీడీవో కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ , జడ్పీటీసీ

విశాలాంధ్ర-కురుపాం: గుండె పోటుతో మృతి చెందిన కురుపాం ఎంపీడీఓ శివరామప్ప మృతదేహానికి వారి స్వగృహం పిఠాపురంలో నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఎంపీపీ శెట్టి పద్మావతి ,జడ్పీటీసీ జి.సుజాత ,అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ గవర విజయ్ ,పంచాయతీ కార్యదర్శులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. భవిష్యత్ లో కురుపాం మండల పరిషత్ నుంచి సంపూర్ణ సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు.

యువతరం పుస్తక పఠనం వైపు అడుగులు వేయాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : స్థానిక కస్పావీధి లో సత్యరామా డిగ్రీ కాలేజ్ అవరణంలో ఆశయ రూరల్ లైబ్రరీఆశయ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు ముగింపు సందర్భంగా విద్యార్థులకు గ్రంథాల యాలపై పుస్తక పఠనం పై అవగాహన సదస్సు అనంతరం 50 మంది విద్యార్థులకు నైతిక విలువలు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సత్యరామా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జగదీష్ మహోన్నత విజ్ఞానాన్ని అందించేది పుస్తకం మాత్రమే బుక్స్ చదివే అలవాటు ఉన్నవారిలో కాన్సెంట్రేషన్, సూపర్ మెమోరీ, రీసనింగ్, డెసిషన్ మేకింగ్ మాములు వ్యక్తుల కన్నా ఎక్కువగా వుంటాయని డాక్టర్ల పరిశోధనలో తేలింది. అలాగే రిలేషన్స్ ని పర్ఫెక్ట్ గా మెయింటైన్ చేయటానికి, ఎమోషనల్ బాలన్స్ కి కూడా బుక్ రీడింగ్ హెల్ప్ చేస్తుంది. ఆశయ సంస్థ అధ్యక్షులు రమణ మాట్లాడుతూ పుస్తక పఠనం వలన భాషా సామర్థ్యం అలవడుతుంది, కథలు సాహిత్యం పుస్తకాలు జాతీయ నాయకులు పుస్తకాలు ఆధ్యాత్మిక పుస్తకాలు నేటి యువతరం సెల్ వదలి పుస్తకాలు చదవాలని అన్నారు. మన మొబైల్ లైబ్రరీ పుస్తకాలు కోసం సత్యరామా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జగదీష్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముకుందరావు,లెక్చరర్ విద్యార్థులు పాల్గొన్నారు.

నీలకంఠాపురం ఎస్ఐ గా నీలకంఠ రావు



విశాలాంధ్ర-కురుపాం: పార్వతీపురం మన్యంజిల్లా లోని ఇటీవల జరిగిన పదిమంది సబ్ ఇన్స్పెక్టర్ ల బదిలీల్లో భాగంగా సీతంపేట పోలీసు స్టేషన్ నుంచి బదిలీపై వచ్చి ఎ.నీలకంఠ రావు నీలకంఠాపురం ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి నుండి ఎస్.ఐ అనీల్ కుమార్ దోనుబాయి పోలీసు స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా ,నిష్పక్షపాత విధులు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎల్విన్పేట సిఐ సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు.